విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 11 ఆగస్టు 2024 | 8 పేజీలు

వయనాడ్ వరద బాధితులను ఆదుకోవడానికి విరివిగా

విరాళాలు ఇవ్వండి

- వయనాడ్ ప్రాంతాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా ఓ భయానక వాతావరణంలో వరద బీభత్సం సృష్టించిందని వయనాడ్ వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకునేందుకు విరివిగా విరాళాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక బైరాగి పట్టెడ లోని పద్మావతి పార్క్ నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

వార్త మెయిన్‌లో

జిల్లాలో 16 మంది ఎస్ఐలు బదిలీ

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే డిఎస్పీలు సిఐల బదిలీలు జరిగిన నేపథ్యంలో ఎస్ఐల బదిలీ ప్రక్రియ కొనసాగింది. జిల్లాలో 16 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ శనివారం ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో బంగారుపాళ్యంలో ఎస్సైగా పనిచేస్తున్న మల్లికార్జున ఎస్బి చిత్తూర్ కు,అనంత పురం జిల్లాకు చెందిన పరుశురాముడు బైరెడ్డిపల్లికి, బైరెడ్డిపల్లి లో ఉన్న కృష్ణయ్యను చిత్తూరు విఆర్‌ఓ కు, తిరుపతి జిల్లా ఆర్సీపురంలో పనిచేస్తున్న చిరంజీవిని తవణంపల్లికి తిరుపతి ట్రాన్స్ కోలో పనిచేస్తున్న ధరణి ధరను కాణిపా కానికి, అక్కడ పనిచేస్తున్న రామ్మోహన్ ను గుడిపాలకు , తిరుచానూ రులో పనిచేస్తున్న వెంకటసుబ్బయ్యను వెదురుకుప్పనికి, ఐరాలలో ఉన్న రమేష్ బాబును చిత్తూరు తాలూకాకు, అక్కడున్న ఉమా మహేశ్వర్ రెడ్డిని వీఆర్ చిత్తూరుకు, చిత్తూరు మహిళ పీఎస్‌లో ఉన్న నాగ సౌజన్యను ఎన్ ఆర్ పేటకు అక్కడ ఉన్న వెంకటసుబ్బమును వీఆర్ చిత్తూరుకు, డి సి ఆర్ బి చిత్తూరులో ఉన్న స్వర్ణ తేజను పలమనేరుకు, విజయపురంలో ఉన్న జయప్పను బంగారు పాళ్యానికి, తిరుపతి సిఐడిలో ఉన్న రాజ్ కుమార్ ను కార్వేటి నగర్ కు ,వి ఆర్ చిత్తూర్ లో ఉన్న కే సుగుణాను చిత్తూరు టూ టౌన్ కు, విఆర్ లో ఉన్న సురేష్ బాబును పిసిఆర్ చిత్తూరుకు బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి

షూటింగ్ బాల్ పోటీలు

- ఎమ్మెల్యే అమరనాధరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

విశాలాంధ్ర-వి.కోట: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం 7వ రాష్ట్ర స్థాయి ఇంటర్ షూటింగ్ బాల్ పోటీలు జరగనున్నాయి. రాష్ట్రం లోని 16 జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు వేదిక వి.కోట కావడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఎన్. అమర్నాథ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడలను ప్రోత్సహించడంతో పాటు స్టేడియాలను నిర్మించడం అలాగే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారు అన్ని రంగాల్లో రాణించేందుకు అన్ని రకాలుగా వసతులుకల్పించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి ఒలంపిక్ స్థాయికి తీసుకెళ్లి గ్రామాలకు, దేశానికి పేరు తెచ్చేలా చేసేందుకు మరింత ముందుకు తీసుకె ళ్లనున్నట్లుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షుడు రంగనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామ చంద్ర నాయుడు, మండల తెలుగు యవత అధ్యక్షుడు ధీరజ్, ముఖ్య నాయకులు క్లస్టర్ ఇన్‌చార్జి రాంబాబు, నాగభూషణం, మురుగేష్, లక్షణ్, బిజేపి నాయకులు కొంగాటం విజయ్, జనసేన నాయకులు పొట్టు భాస్కర్, సోము, పట్టణ అధ్యక్షులు నారాయణ స్వామి, కార్యదర్శి ముకుంద నాయుడు, సతీష్, అమర, మురళిలు హాజరుకాగా రాయలసీమ షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ నరేష్ బాబు, అధ్యక్షులు పవన్ కళ్యాణ్, కార్యదర్శి వేణుగోపాల్, పీఈటీలు పాల్గొన్నారు.

కొత్తచట్టాలపై అవగాహన కల్పించండి

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ వీ.ఎన్. మణికంఠ చందోలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కొత్తచట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించి నేరాలు జరగకుండా చూడాలని చిత్తూరు జిల్లా ఎస్పీ వీ.ఎన్. మణికంఠ చందోలు అన్నారు. శనివారం కార్వేటినగరం పోలీస్ స్టేషనన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొత్తచట్టాలపై మహిళా పోలీసుల ద్వారా కళాశాల్లో విద్యార్థులకు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మైనర్ బాలికలపై జరిగే అఘాయిత్యాలు మోస గించడం, వేధించడంపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి అలాంటి నేరాలు జరగకుండా చూడాల్సిన ఆవస రం ఉందన్నారు. సర్కిల్ పరిధిలో క్రైమ్ రేటును తగ్గించాలని, ప్రజలతో స్నేహబా వంతో మెలుగుతూ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ క్రమంలో భాగంగా పోలీస్టేషన్‌లో సమస్యలను తెలుసుకొని పలు రికార్డులను పరిశీలిం చారు. ఆయన వెంట సి.ఐ హనుమంతప్ప, ఏఎస్.ఐ మునికృష్ణ పలువురు పోలీస్ సిబ్బం ది పాల్గొన్నారు. అదే విధంగా శ్రీరంగరాజా పురం పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేశారు.

ఈ ప్రభుత్వం ఏ రాజ్యాంగంతో నడుస్తోంది?

అంబేద్కర్ రాజ్యాంగమా.. లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగమా..?

విశాలాంధ్ర - వి.కోట: రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం పాలన జరుగుతోందా లేక లోకేష్ వ్రాసుకున్న రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తో ందా..? అని చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి.శ్రీని వాసులు ప్రశ్నించారు. విజయవాడ స్మృతివనంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమా నాన్ని ఆయన ఖండించారు. విగ్రహం సమీ పంలో లైట్లు ఆర్పి బోర్డులు తొలగించడం హేయమైన చర్యగా అభివర్ణించారు.

ఈ ప్రభుత్వం ఏ రాజ్యాంగంతో నడుస్తోంది?

(మొదటి పేజీ తరువాయి) ఇలాంటి చీకటి పాలన చేస్తున్న ప్రభుత్వాన్ని తొలగించి గవర్నర్ పాలన విధించాలని డిమాండ్ చేశారు. పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ చైర్మన్ ప్రహ్లాదా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అయిన అంబేద్కర్‌ను పాలక ప్రభుత్వం అవమానించడాన్ని ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు వారి పతనానికి నాంది అన్నారు. చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి.శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ముఖ్య సలహాదారు ఎస్.ఎ.గౌస్, రాష్ట్ర కార్యదర్శి వి.ఎన్.నాగరాజు, ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ దవనం భక్త, ఎంపీటీసీలు మురుగేష్, వి.ఎన్.హరి, మాజీ మార్కెట్ మండల యూత్ అధ్యక్షుడు బాలాజీ, కమిటీ చైర్మన్ ప్రహ్లాదా, గంగవరం మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గిరి రాజా రెడ్డి, జవునిపల్లి సర్పంచ్ చలపతీ భారతమ్మ, కుంభార్లపల్లి సర్పంచ్ సుభాష్, బైరుపల్లి సర్పంచ్ నీలమ్మ ఇంద్రేష్, ఎస్సీ సెల్ బాబు, ఎండిహెచ్ పవన్, వార్డు సభ్యులు ఖాదర్ ఖాన్, కుమార్ రాజా, శశికళ, గిరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 17 నుండి 19వ తేదీ వరకు
తొండమాన్ పురం శ్రీ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : తొండమాన్ పురం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆగస్టు 17 నుండి 19వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఆగస్టు 16న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణంతో పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయి.ఇందులో భాగంగా ఆగస్టు 17న ఉదయం పవిత్ర ప్రతిష్ఠ, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఆగస్టు 18న ఉదయం పవిత్ర సమర్పణ, సాయంత్రం చతుష్టానార్చన నిర్వహిస్తారు. ఆగస్టు 19న ఉదయం మహా పూర్ణాహుతి, పవిత్ర వితరణ, స్నపనతిరుమంజనం, చక్రస్నానంతో పవిత్రోత్సవాలు ముగుస్తాయి. అనంతరం సాయంత్రం ప్రాకార ఉత్సవం, ఆస్థానం చేపడతారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర - చిత్తూరు : రామకుప్పం మండల పరిధిలోని పంచాయతీల సర్పంచులకు , కార్యదర్శులకు పంచాయతీల అభివృద్ధి తదితర అంశాలపై మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కార్యక్రమానికి ట్రైనీలుగా జిల్లా కేంద్రం నుండి విచ్చేసిన శివయ్య మరియు మహేష్ ల ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించడం జరిగిందని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి ఈశ్వరన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు పంచాయతీ అభివృద్ధి పై శిక్షణా తరగతులు నిర్వహించి మొదటి రోజు గ్రామ పంచాయతీ పరిపాలన పై రెండవ రోజు పారిశుధ్యంపై మరియు ఆఖరి రోజైన శనివారం వీధుల్లో పారిశుధ్య కార్మికులు వీధుల్లో చెత్త సేకరణ తో పాటు ఇంటింటికి తిరిగి తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా ఏ విధంగా సేకరించడం అదేవిధంగా వీధి దీపాలు ఎల్ ఈ డీ దీపాలు ఏర్పాటు చేయడం తదితర అంశాలపై శిక్షణ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవో పీఆర్ డీ రాధాకృష్ణ, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నేడు మాల మహానాడు కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - చిత్తూరు : మాల మహానాడు కార్యవర్గ సమావేశాన్ని ఈనెల 11న నిర్వహించనున్నట్లు ఆ సంఘ అధికార ప్రతినిధి మల్లెల మోహన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు స్థానిక శ్రీనివాస కళ్యాణమండపంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనంతో పాటు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు హాజరవుతున్నారని మండల నూతన కమిటీతోపాటు ఎస్సీ వర్గీకరణ పై భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు మండలంలోని యువకులు మేధావులు మాల కుటుంబ సభ్యులందరూ సభను జయప్రదం చేయాలని మల్లెల మోహన కోరారు.

ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో డిపాజిట్ల విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో యూనియన్లు డిపాజిట్లు చెల్లించే విధానాన్ని రద్దు చేయాలని ఇండియన్ రైల్వే మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు మీరయ్య డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి పులివర్తి రవీంద్ర నాయుడు, వైస్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మనోహర్ తదితరులతో కలిసి మీరయ్య మీడియాతో మాట్లాడారు. ఏడో వేతన విధానం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 18 నెలల సంబం దించిన మూడు డీఏలను కేంద్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రైల్వేలో ట్రేడ్ యూనియన్ గుర్తింపు ఎన్నికలు తక్షణమే జరిపించాలని కోరారు.నేషనల్ ఇంక్రిమెంట్ అమలు జరపాలని, ఎన్నికలకు ముందు అన్ని ట్రేడ్ యూనియన్లకు సమానమైన అవకాశం కల్పించడంతో పాటు లెవెల్ ప్లేయింగ్ అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్ఎఫ్ఐఆర్, ఏఐఆర్ఎఫ్ వాటి అనుబంధ యూనియన్‌ల గుర్తింపు రద్దు చేయాలన్నారు. గుర్తింపు సంఘాలుగా చలామణి అవుతున్న సంఘాల నుంచి రైల్వేకి రావలసిన ఔట్ స్టాండింగ్ డ్యూస్, ఆఫీసుల అద్దెలు, విద్యుత్ బకాయిలు, వాటర్ చార్జెస్ తక్షణమే చెల్లించేలా చర్యలు రైల్వే మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలని కోరారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా జరిపేందుకు సెంట్రల్ లేబర్ కమిషనర్ వారి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు.

డి.వి.సత్రంలో యుటిఎఫ్
స్వర్ణోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల కేంద్రంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిం చారు. శనివారం ఉదయం ఏడు గంటలకు జిల్లా అధ్యక్షులు జీజే రాజశేఖర్ ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సమావేశానికి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని తెలియజేశారు. సమస్యల కొరకు పోరాడిన ప్రభాకర్, మైనేని, అప్పారి, రామిరెడ్డి గారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణయ్య అసోసియేట్ అధ్యక్షులు రమేష్, అధ్యక్షులు దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి హుస్సేన్ భాషా,కార్యదర్శులు, యుటిఎఫ్ కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

గిరిజనులకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని నెలబల్లి-రెట్టపల్లి గ్రామపంచాయతీ, నక్కలకాల్వఖండ్రిగ చల్లా గిరిజనులు మరియు గిరిజన కాలనీలోని 65 మంది వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు పిల్లలకు శనివారం, చిల్లకూరు గ్రామానికి చెందిన పీపుల్స్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్టు నిర్వాహకులు పోతుగుంట మల్లిఖార్జునరావు తమ స్వంత నిధులతో ఒక జత బట్టలు పంపిణీ చేసారు. వ్యవసాయ శాఖ అధికారిణి భవాని, తెలుగుదేశంనాయకులు ఆబాక రమణారెడ్డి, సభ్యులు కంటేపల్లి చెంచయ్య మరియు చల్లా శీనయ్య తదితరులు పాల్గొన్నారు. విద్య యొక్క ఆవశ్యకత వివరించారు. ఆరోగ్యంగా ఉండేందుకు సూచనలు తెలిపారు.

ఆలయాల్లో శ్రావణ శనివారం పూజలు

విశాలాంధ్ర - చిత్తూరు : మండలంలోని పలు ఆలయాల్లో శ్రావణ శనివారం పూజలు నిర్వహించారు స్థానిక కమలాంజనేయ స్వామి ఆలయంలో ప్రధానార్చకుడు వశిష్టాచార్యులచే ఆకు పూజను సాంప్రదాయవద్ధంగా నిర్వహించారు అదేవిధంగా రాజనాలబండ పై ప్రసన్న ఆంజనేయస్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి లకు విశేష అభిషేకాలు అలంకరణ గావించారు వీటితోపాటు దేవర గుడిపల్లి ఆంజనేయ స్వామి కరణం వారి పల్లి అభయాంజనేయ స్వామి తదితర ఆలయాల్లో శ్రావణ శనివారం పూజలను ఘనంగా నిర్వహించారు

రాజనాల బండ మహిమతో దొంగలించబడ్డ సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర - చిత్తూరు : సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండ మహిమతో దొంగలించబడ్డ సొత్తు బాధితులకు స్వాధీన పరచడం జరిగిందిబాధితుల కథనం మేరకు...కర్ణాటక రాష్ట్రం మలబాగలు తాలూకా కొత్త మంగళం కు చెందిన బాలసుబ్రమణ్యం ఇంట్లో గత నెల రోజుల క్రితం 15 గ్రాముల బంగారం దొంగలించబడింది చుట్టుపక్కల విచారించిన ఫలితం లేకపోవడంతో బాధితులు రాజనాల పండుగను ఆశ్రయించారు అనుమానితులను బండపైకి రప్పించారు ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అనుమానితులకు కౌన్సిలింగ్ జరిపారు గత వారం క్రితం వాయిదా వేసుకుని వెళ్లారు స్వామి వారి మహిమలు తెలుసుకున్న అనుమానితుల్లో ఒకరు ఈనెల 7న తన ఇంటి ముందున్న ఆటోలో సొత్తును పడేసి వెళ్లిపోయారని బాధితుడు బాలసుబ్రమణ్యం తెలిపాడు తన సొమ్ము రాజనాల బండ ప్రసన్న ఆంజనేయస్వామి లక్ష్మీ నరసింహస్వామి ల అనుగ్రహంతో లభ్యమయినందున శనివారం ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయ నిర్వాహకులచే సొత్తును తీసుకున్నట్లు బాలసుబ్రమణ్యం తెలిపాడు టిటిడి ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహంపై దాడి హేయమైన చర్య

సత్యవేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి నూకతోట రాజేష్

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : విజయవాడ నగర నడిబొడ్డులు ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం పై దాడి చేయడం హేయమైనా చర్య అంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్య వేడు ఇన్చార్జి నూకతోట రాజేష్ ఖండించారు. మండలంలోని పల్లమాల గ్రామం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ' పాల' తో విగ్రహాన్ని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా నూక తోట రాజేష్ మాట్లాడుతూ బీ ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదు సామాజిక వర్గానికి ప్రపంచానికి గుర్తున్న వ్యక్తి ఆయన విగ్రహం పై దాడికి పాల్పడడం దుశ్చర్య అన్నారు. ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వం పనిని ఆరోపించారు ప్రజాస్వామిక వాదులు దీనిపై ఆగ్రహం చెందుతున్నారు అన్నారు, నేటి పాలనలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు, దాడి చేయడమే కాకుండా విగ్రహ ఏర్పాటుకు ఎంతో ఖర్చు వెచ్చించి చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేరును తొలగించడానికి నిరసిస్తూ ఖండిస్తున్నా మన్నారు, దీనిపై చర్యలు తీసుకోకపోతే దళిత సంఘాలు ఆగ్రహానికి గురికా వాల్సి వస్తుందని హెచ్చరించారు, అనంతరం సత్యవేడు నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్ మాట్లాడుతూ అంబేద్కర్ మహా శిల్పం పై దాడి ఘటనలో సర్కారు ఇప్పటికి స్పందించలేదు దాడి పై అంబేద్కర్ వాదులు మండి పడుతున్నారు దాడి జరిగిన రెండు రోజులు అవుతున్న పోలీసు వ్యవస్థ ఏ ఒక్కరిని అరెస్టు చేయగలరు కనీసం కేసు నమోదు చేసి విచారిస్తామని కూడా ఏపీ ప్రభుత్వం ప్రకటించలేదని విమర్శించారు, నేటి ప్రభుత్వం కక్షపూరిత పాలన కొనసాగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు, తెలుగుదేశం ప్రభుత్వం చచ్చిపోతే రాజకీయాలు కొనసాగిస్తున్నదన్నారు, ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుపై రాష్ట్ర స్పందించలేదన్నారు, అంటే మాలలకు తీవ్రమైన అన్యాయంచే యడానికి టీడీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్న దని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి జిల్లా కార్యదర్శి మణి నాయుడు, అజయ్ కుమార్ రెడ్డి, రవి రెడ్డి, దేవత సంజీవయ్య, జి గురవయ్య, యు గురునాథం, ప్రసాద్ పాల్, సర్పంచ్ వెట్టి ప్రసాద్, యువకులు వరదయ్యపాలెం మండలం నాయకులు నాయుడు దయాకర్ రెడ్డి, వినోద్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

– పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర – గంగవరం : మండలంలోని గుండుగల్లు లో వెలసివున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో గ్రామస్తులు మరియు నిర్వాహకులు స్వామివారికి ప్రత్యేక అలంకరణలు నిర్వహించి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అదేవిధంగా గొర్రెలదొడ్డి గ్రామంలో వెలసి ఉన్న అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సైతం ఆయన హాజరయ్యారు. అందులో భాగంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం తెలపడంతో పాటు తీర్థ ప్రసాదాలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి,గిరిధర్,బత్తిగౌడ్, రాధాకృష్ణ, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతకు ఉద్యోగ అవకాశం

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఆదేశం మేరకు తిరుపతి జిల్లాలో గిరిజనుల కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. ఇంగ్లీష్ భాష చదవటం, రాయడం వచ్చి ఉండాలన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్, చెన్నై ప్రాంతాలలో అమేజాన్ కంపెనీలో పికప్, ప్యాకింగ్, స్కానింగ్, లోడింగ్, అన్ లోడింగ్ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అలాగే వారానికి 5 రోజులు షిఫ్ట్ ల వారిగా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ.17,000 జీతం, పీఎఫ్, ఈఎస్ఐ, అదనపు పనికి కూడా వేతనం ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ గిరిజన యువత ఈ నెల 12వ తేదీ శ్రీకాళహస్తిలోని ఎస్‌వీపీ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలకు రావాలని కోరారు. బయోడేటాతో 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 94935 24121, 84650 43892ను సంప్రదించాలని చెప్పారు.

టీటీడీ పాలక మండలిలో సుమన్‌కు అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: టీటీడీ పాలకమండలిలో సినీ నటులు సుమన్‌కు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణ గౌడ్, సురేంద్ర నాయుడు, మాధవ్, నాగవర్ధన్, హేమంత్ కోరారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం వారు మీడియా తో మాట్లాడుతూ.. తాము గత నాలుగు దశాబ్దాలుగా సుమన్ అభిమానులుగా ఉన్నామన్నారు. చలనచిత్ర చరిత్రలో ఎన్టీఆర్ తరువాత సుమన్ పౌరాణిక పాత్రలు పోషించి ప్రేక్షకాదరణ పొందారన్నారు. అన్నమయ్య, శ్రీరామదాసు, సత్యనారాయణ వ్రతం సినిమాలలో వెంకటేశ్వర స్వామి అంశాల పాత్రలను పోషించి శ్రీవారి భక్తులను సైతం ఆకట్టుకున్నారని కొనియాడారు. ఈ పాత్రలు ధరించి, షూటింగ్ సమయంలో చల్లనీటి స్నానం చేసి, నేలపై పడుకుని నిష్ఠతో ఉండేవారని అందుకే ఆయన చేసిన దేవుని పాత్రలు ప్రజాదరణ పొందాయన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపు .. ప్రచారం చేసి తన రాజకీయ గురువు చంద్రబాబు అని చెప్పుకోవడం టీడీపీ గర్వించ తగ్గ విషయం అన్నారు. సహనటుడిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సుమన్‌కు టీటీడీ పాలకమండలిలో చోటు కల్పించేలా దోహదపడాలన్నారు. పదవీకాంక్ష తమకు సుమన్‌కు లేదన్నారు. ఇది సుమన్ మనసులోని మాట కాదని, అభిమానులంతా కలిసి కోరుకున్న కోరికని మీడియాకు తెలియజేశారు.

టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థుల ప్రకటన

విశాలాంధ్ర–తిరుపతి సిటీ: త్వరలో జరగబోవు టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు ఎన్నికల్లో టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున పోటీ చేయు 5 మంది ప్యానల్ సభ్యులను ఆ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ ప్రకటించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున చీర్ల కిరణ్, గుంటూరు రేఖ, వంకీపురం పవన్, సునీల్ కుమార్ యాదవ్, ఏ.మణికంఠ పోటీ చేస్తారని వెల్లడించారు. ఈ ప్యానల్‌లో ఉన్న ప్రతి అభ్యర్థి కరోనా విపత్కర సమయంలో ఆనందయ్య మందు, ఆక్సిజన్ సిలిండర్లు, పౌష్టిక ఆహారాలు ఉద్యోగులకు అందించారని, భక్తుల కోసం అన్నదానం, చలివేంద్రం ఏర్పాటు చేసారని తెలిపారు. ఉద్యోగి సమస్య ద్వారా ప్రత్యక్షంగా ఉద్యోగుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొన్ని పరిష్కారానికి కృషి చేసారని, సీపీఎస్ రద్దు కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేసి అనేక సార్లు అరెస్ట్‌లు, గృహ నిర్భంధనలకు గురి అయ్యారని, పలు పోలీసు కేసులు కూడా పెట్టారని గుర్తు చేశారు. ఉద్యోగుల కోసం అనేక సేవలు చేసిన తమ ప్యానల్‌ను ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉద్యోగుల కోసం, బ్యాంకు అభివృద్ధి కోసం మరింత మెరుగైన సేవలు చేసే భాగ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో ప్యానల్ అభ్యర్థులతో పాటు టీటీడీ ఉద్యోగ సంఘ నాయకులు గోపి కుమార్ రెడ్డి, వెంకటేశ్వర బాబు, ఉమా శంకర్, గుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యు.టి. ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర – గూడూరు : యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం 50 వసంతాల వేడుక సందర్భంగా శనివారం గూడూరు పట్టణంలోని వి.ఆర్. ఏ భవనం ఎదుట పతాక ఆవిష్కరణ చేసి చేశారు. ఈ సందర్భంగా యు.టి. ఎఫ్ జిల్లా కార్యదర్శులు సుధీర్, హరిబాబు మాట్లాడుతూ ఒకవైపు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ పాఠశాలల పరిరక్షణకు విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమాజంతో కలిసి కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల కోసం పదవ తరగతి టెస్ట్ పేపర్లు అనుభవజ్ఞుల తో తయారు చేయించి అందుబాటు ధరలో అందిస్తోందని పేర్కొన్నారు. పలు సామాజిక ఉద్యమాలలో భాగస్వామి గా ఉన్న యుటీఎఫ్ సభ్యత్వం ఉపాధ్యాయులకు గర్వకారణమన్నారు.అనంతరం రాష్ట్ర కౌన్సిలర్ వాసుదేవరావు యుటిఎఫ్ గురించి ,యుటిఎఫ్ ప్రస్థానం గురించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు నాగేశ్వర రావు, గూడూరు రూరల్ కమిటీ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఎ.రవి, మరళి సింగ్ చిల్లకూరు మండల ప్రధాన కార్యదర్శి మురళి మోహన్, గురునాథం రిటైర్డ్ టీచర్లు రాజేంద్ర ప్రసాద్, చెంచునారాయణ, నాగరాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర : చిత్తూరు: ఈనెల 13న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి నరసింహులు పిలుపునిచ్చారు శనివారం స్థానికంగా మండల స్థాయి ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది మందకృష్ణ మాదిగ సాధ్యంలో ఎమ్మార్పీఎస్ చే 30 సంవత్సరాల ఉద్యమ ఫలితమే ఎస్సీ వర్గీకరణకు మార్గం చూపిందని ఆయన ఈ సందర్భంగా అన్నారు మాదిగలు సామాజికంగా ఆర్థికంగా ఎదుగుదలకు ఎస్సీ వర్గీకరణ ఒక్కటే మార్గమని తలచిన మందకృష్ణ మాదిగ పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు పోరాటంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ తీసుకొని ఈనెల 13న మందకృష్ణ మాదిగ హైదరాబాద్ కు చేరుకుంటారని అక్కడ ఘన స్వాగతం పలికి ఆయనకు కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రతి ఒక్కరూ కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ వి అధ్యక్షుడు బాజీగం హరిబాబు ఉపాధ్యక్షుడు పగడాల గోవిందు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అందలపల్లి అంజప్ప ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు మల్లూరు హరిబాబు పలగార్లపల్లి ఎస్ రెడ్డప్ప కాటిపేరు లక్ష్మన్న బి రెడ్డప్ప లోకేష్ శేఖర సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

13న శ్రీహరికోటకు ఉప ముఖ్యమంత్రి రాక

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: ఈనెల 13న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట షార్ కు ముఖ్య అతిథిగా విచ్చేయ నున్నారు. 13 ఉదయం గన్నవరం నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో షారుకు 9 గంటల 30 నిమిషాలకు చేరుకొని సాయంత్రం నాలుగు గంటల వరకు తిరిగి వెళ్లనున్నట్లు తెలిపారు. షారులోని ఎం ఆర్ కురూపు ఆడిటోరియంలో జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించునున్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికల అందజేయనున్నట్లు చెప్పారు. బందోబస్తు విషయంలో కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలతో జిల్లా పోలీసులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఇస్రో ఆధ్వర్యాన గత నెల 14 నుంచి ఈ నెల 15 వరకు జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఈ వేడుకలు ఒడిశా, పుదుచ్చేరి, తమిళనాడు, గుంటూరుల లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 13న శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రం లో జరిగే కార్యక్రమం కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ పాల్గొంటున్నట్లు ఇస్రోశాస్త్రవేత్తలు తెలిపారు.

ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాల అంకురార్పణ

కన్నుల పండువగా ధ్వజారోహణం....

విశాలాంధ్ర- ఏర్పేడు: ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలో వెలసిన ద్రౌపతి దేవి సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో 154వ బ్రహ్మోత్సవాలు శనివారం అంకురార్పణ జరిగింది . ఈ బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా పాపానాయుడుపేటలో చేనేత సంఘం ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శని వారం ఉదయం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వ హించారు. అనంతరం ధ్వజారోహణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వ హించారు. ఆలయ ఆవరణంలో ఉన్న ధ్వజస్తంభానికి పూజలు నిర్వహి ంచి ఉత్సవాలను ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలితా కరుణాకర్, ఉత్సవ కమిటీ సభ్యులు అన్నామలై మొదిలియార్, మురుగప్ప మొదలియార్, అర్జున బాబు, తదితరులు పాల్గొన్నారు...

నెహ్రూ హైస్కూల్ గ్రౌండ్‌ను ఎగ్జిబిషన్లకు వాడుకోవడం తగదు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: స్థానిక నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ మైదానాన్ని తిరుపతి కార్పొరేషన్ ద్వారా ఎగ్జిబిషన్లకు, ప్రదర్శనశాలలకు వాడుకోవడం తగదని బీజేపీ నేత స్టేట్ కౌన్సిల్ మెంబర్ భక్తవత్సలం ఒక ప్రకటనలో హితవు పలికారు. మైదానాలు ఆక్రమణలకు గురై ఆట స్థలాలు లేక విద్యార్థులు ఎదుగుదల కోల్పోతున్నారని సరైన దేహదారుఢ్యం పిల్లల్లో కరువైందన్నారు. విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని కలిగించడం ద్వారా వారిలో మనోవికాసంతో పాటు క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకు రావడం పోయి ఇందుకు భిన్నంగా అరకొరగా ఉన్న క్రీడామైదానాన్ని నగరపాలక సంస్థ ఆర్థిక అవసరాల కోసం ప్రదర్శనశాలలకు కేటాయించడం దురదృష్టకరం అన్నారు. ప్రస్తుతం ప్రదర్శనశాల ఏర్పాటు చేయడానికి సన్నద్ధమవుతునందున వెంటనే నిలుపుదల చేయాలని కమిషనర్‌ను డిమాండ్ చేశారు. అరకొర వసతులు కలిగినటువంటి క్రీడా మైదానాన్ని వెంటనే అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం క్రీడల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ సభలు సమావేశాలు కేటాయించి సొమ్ము చేసుకున్న వైనాన్ని కీడా అభిమానులందరూ నిరసించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సృజనాత్మక శక్తితో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక నిధులు కేటాయించి క్రీడాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

తరంగ పోటీలకు తరలిరండి

విశాలాంధ్ర - పుంగనూరు: మదర్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోపుంగనూరు పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ హైస్కూల్ విద్యార్థులకు స్వాతంత్ర్యం యొక్క మహత్వం తెలుసుకొనుటకు మరియు దేశం పట్ల ప్రేమ మరియు దేశభక్తిని నింపే ఉద్దేశ్యంతో ఈ నెల 18న శ్రీ జ్ఞానంబిక ఇంగ్లీష్ మీడియం స్కూల్లో తిరంగా పేరుతో క్విజ్ పోటీను నిర్వహించుకున్నారు. విజేతలకు ఆసక్తికరమైన బహుమతులు ఉన్నాయి. మొదటి స్థానానికి 5001, రెండవ స్థానానికి 3001 మరియు మూడవ స్థానానికి 2001మరియు ఉత్తమ ప్రదర్శనలకు 1001 నగదు పురస్కారాలు తో పాటు పాల్గొనే ప్రతి విద్యార్థి కి పార్టిసిపేట్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంది. రిజిస్ట్రేషన్ కోసం లేదా మరిన్ని వివరాల కోసం ఈ నెంబర్లను సంప్రదించండి 9989796472, 90304 60050.

దాడి కేసులో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణంలోని బనిగి సాహెబ్ పేట ప్రాంతంలో దాడి కేసులో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఒకటవ పట్టణ సీఐ పాపారావు కథనం మేరకు గూడూరు పట్టణంలోని బనిగి సాహెబ్ పేటకు చెందిన అల్లా బక్షు కు మసీదు ప్రాంతానికి చెందిన సోనియాతో వివాహమైందన్నారు. గత కొంతకాలంగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయన్నారు. బనిగిసాహెబ్ పేటలో సోనియా ఒంటరిగా నివాసం ఉంటోంది. సోనియా ఆమె సోదరులు జకీర్ షకీర్ లు సోదరితో మాట్లాడేందుకు వెళ్లగా అదే సమయంలో అల్లా భక్షు అతని తల్లిదండ్రులు రోకలీ బండతో సోనియా ఆమె సోదరులపై దాడి చేశారు. దీంతో తీవ్ర గాయాలైన జాకీర్ ను గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాదమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడన్నారు.సోనియా, మరో సోదరుడు షాకీర్ లకు గాయాలు కావడంతో వారు గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అనంతరం పట్టణ సీఐ పాపారావు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నరు.

తిరుపతిలో బలిజ వివాహ పరిచయ వేదిక

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి పట్టణంలో బలిజ వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవాసమితి చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నీలం నరేంద్రనాథ్ పేర్కొన్నారు. తిరుపతిలోని యూత్ హాస్టల్ లో శనివారం ఉదయం "బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి" (బీస్) కార్యవర్గ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్రనాథ్ మాట్లాడుతూ తిరుపతి పట్టణ శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బలిజ వివాహ పరిచయ కార్యక్రమాన్ని త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న బలిజ ఉద్యోగులు కులంతో సంబంధం లేకుండా అన్ని కులాలవారికి, మతాల వారికి వృత్తి పరంగా సహాయపడతామని తెలియజేశారు. ఈ సమావేశంలో కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు సింగంశెట్టి మునిశంకరయ్య , శాశ్వత అధ్యక్షులు పగడాల సత్యనారాయణ నాయుడు, నీలం నరేంద్రనాథ్ , ప్రధాన కార్యదర్శి తోకల అశోక్ కుమార్ , ఉపాధ్యక్షులు బి .ప్రభు రెడ్డి , పూల సురేష్ , చంద్రశేఖర్ , పుల్లా బాలాజీ , కె .జయప్రకాశ్ , కె.వి వంశీ కృష్ణ , తోట మధుసూధన , అత్తిరాల మోహన్ , జాయింట్ సెక్రటరీ కిషోర్ (సచివాలయం), ఇరివిశెట్టి వేంకటాద్రి , రామానాయుడు ధర్మేంద్ర . జి .వి రాజు (టెన్నిస్ చీఫ్ కోచ్), గుణశేఖర్ , రవి కుమార్ (పంచాయతీ రాజ్), శ్యామ్ (పంచాయతీ రాజ్) మురళి ప్రసాద్ (టి .టి .డి) వెంకటేష్ (ఔట్సోర్సింగ్ జిల్లా అధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు.

మంచి పాలనకు గుర్తు పచ్చటి మొక్కలు

50 రోజుల అభివృద్ధి పాలనపై మొక్కలు నాటిన టిడిపి యువ నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి శాసనసభ్యుడిగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి 50 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా శ్రీకాళహస్తిలో ఈ 50 రోజులలో జరిగిన అభివృద్ధికి గుర్తుగా టిడిపి యువ నాయకులు జయప్రకాష్ ఆధ్వర్యంలో 50 మొక్కలను తెలుగుదేశం పార్టీ నాయకులు నాటారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ మంచి పాలనకు గుర్తు ఈ పచ్చటి మొక్కలు అన్నారు. "ఈ 50 రోజులలో శాసనసభ్యులు బొద్దుల వెంకట సుధీర్ రెడ్డి రాజీవ్ నగర్‌లో అక్రమ కట్టడాలు కూల్చి, కబ్జాలకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపడం, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో దళారీ వ్యవస్థను రూపు మాపి దేవస్థానం ఆదాయం గణనీయంగా పెరిగేలా చేయడం, మునిసిపాలిటీ పరిధిలోని కాలువలకు పూడిక తీయించి స్వచ్ఛ శ్రీకాళహస్తికి శ్రీకారం చుట్టడం, సంక్షేమ హాస్టళ్లను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడం, రౌడీయిజంపై కన్నెర్ర చేసి ప్రశాంతమైన వాతావరణం తీసుకురావడం, పట్టణంలోని 4 మాడ వీధులలో రాజకీయ ఫ్లెక్సీలు లేకుండా చేశారని తెలిపారు. టిడిపి పాలన... ఇలా చెప్పుకుంటూ పోతే అంచనాలకు మించి శ్రీకాళహస్తిని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తోన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇలాగే అందరి మన్ననలు పొందుతూ తండ్రికి మించిన తనయుడిగా పేరు తెచ్చుకోవాలని" ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు లోకేష్, యశ్వంత్, మీర్జా, కరీం, ఖాదర్,అభిరాం తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతగా మెడ నూరు సురేష్ రెడ్డి , శాంతి దంపతులు వ్యహరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదలకు సేవా చేయడం లోనే సంతృప్తి అని పేర్కొన్నారు. యువత సేవా కార్యక్రమాల పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాధయ్య, కరిముల్లా, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, నాగరాజు, కృష్ణా రెడ్డి, శ్రావణ్, వాకటి శ్రీనివాసులు, విజయ్, నాగేంద్ర, యశ్వంత్, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి లారీ బోల్తా

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలం అక్కరపాక గ్రామం సమీపంలో జాతీయ రహదారి వెంబండి పొదలలో శనివారం తెలవారు జామున లారీ అదుపు తప్పి బోల్తా పడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాలు మేరకు చెన్నై నుండి నెల్లూరు వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. గాయపడిన డ్రైవర్‌ను నాయుడుపేట ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. అయితే ఈ విషయంపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

నేటి నుండి సర్పంచులు, సెక్రటరీలకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో నేటి నుంచి మూడు రోజులు పాటు గ్రామ సర్పంచులకు, సెక్రటరీలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో శివరాం ఓ ప్రకటనలో శనివారం తెలిపారు. పంచాయతీ విధులు, బాధ్యతలు, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ,చెత్త సేకరణ, వర్మి కంపోస్టు తయారీ, పంచాయతీ అభివృద్ధికి సంబంధించి ప్రణాళిక, ఆర్థిక వనరులు సమీకరణ తదితర అంశాలపై ఈ నెల 12, 13, 14వ తేదీలలో శిక్షణ తరగతులను పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణా తరగతులకు జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతానన్నారు. తప్పకుండా 22 పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.

తెలుగు భాషకు పూర్వ వైభవం వస్తుంది

నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

విశాలాంధ్ర-పలమనేరు: తెలుగు భాషా రక్షణకు కృషి చేయాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కు గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో శనివారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఎం. పి. మాట్లాడుతూ తెలుగు భాషకు పూర్వ వైభవం వస్తుందని, అందుకు తగిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, మురళి, సురేష్, వినోద్ పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డిని పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కేవీబీ పేట గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడు తున్నట్లు సమాచారం అందచుకున్న రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి ఎన లేని కృషి చేశారని, అన్నారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ దేవకీలోకనాధరెడ్డి, మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ. పలువురు నాయకులు ఉన్నారు.

ఆల్తూరుపాడు రిజర్వాయర్ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: నెల్లూరు జిల్లా జడ్పీ భవన్‌లో జరిగిన సర్వసభ సమావేశంలో నియోజకవర్గ సమస్యలపై చర్చిస్తున్న వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ వెంకటగిరి నియోజకవర్గంలో ముఖ్యంగా ప్రధానమైన సమస్యల్లో భాగమైన సాగునీరు, త్రాగునీరు పై రైతులు, నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నా నియోజకవర్గంలో ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులకు 26 శాతం లెస్ కు టెండర్ వేసి పనులు చేయకుండా వెళ్లిన కాంట్రాక్ట్ పై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని ప్రశ్నించారు. ఆల్తూరుపాడు వెల్లంపల్లి గ్రామ రైతులు గత 40 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న 250 ఎకరాల పొలాలను రిజర్వాయర్ కోసం వదిలేసుకున్న ఇప్పటివరకు ఆ రైతులకు నష్టపరిహారం అందించలేకపోవడం బాధాకరమైన విషయం ఆ రైతులకు నష్టపరం అందించి ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తిచేసి వెంకటగిరి శ్రీకాళహస్తి తిరుపతి నియోజకవర్గ ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించే విధంగా రూపు కల్పన చేయ్యాలని కోరటం జరిగింది. అదేవిధంగా ప్యాకేజీ నెంబర్ 12 పనులు కూడా త్వరగా పూర్తిచేసి కలువాయి మండలంలోని కేసునేనిపల్లి, తోపుగుంట, చౌటపల్లి గ్రామ రైతులను కూడా ఆదుకోవాలని కోరారు. కూల్లూరు చెరువు నిర్మాణ పనులు కుడా 2015-2016 టీడీపీ ప్రభుత్వంలో మొదలుపెట్టిన ఇప్పటికి 85 శాతం పనులు మాత్రమే పూర్తియనవి చెప్తున్నారు. దీన్ని కుడా త్వరగా పూర్తి చేస్తే పేట, మదన్నగారిపల్లి గ్రామాల రైతులకు 1100 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు అన్నారు. కెనాల్ పనులు పై ప్రభుత్వనికి నివేదికలు ఇవ్వాలని తెలియజేసారు.

ఆదిశంకరలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా లో 33 కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కళా శాల చైర్మన్ డాక్టర్ వంకి పెంచలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే కాకుండా వారు జీవితంలో స్థిర పడేందుకు అవసరమైన వసతులు సమకూర్చడంలో ఆదిశంకర కళాశాల యాజమాన్యం ముందు ఉంటుందని పేర్కొన్నారు. అందులో బాగంగా ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం కలశాల చైర్ పర్సన్ అరవింద, వైస్ చైర్ పర్సన్ వంకీ అనూషలు మాట్లాడుతూ గత 28 సంవత్సరాల్లో ఆదిశంకర విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించుటలో ముందు ఉంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వార పలువురు ఉద్యోగాలు పొందడం సంతోషంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళా లో 1845 మంది విద్యార్థులు పాల్గొనగా 532మంది నియామక పత్రాలు అందుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కటారి అరవింద, కలశాల డైరెక్టర్ రాజా మురగ దాస్, కో ఆర్డినేటర్‌లు విజయ నిర్మల, సురేష్, వేణు మాధవ్, డాక్టర్ మురళి, ఏవో రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న నగరి శాసనసభ్యులు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ శనివారం నాడు కుటుంబ సభ్యులతో కలసి కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు ఆలయ అధికారులు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు పుతల పట్టు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ కి ఘన స్వాగతం పలికారు.

శ్రీ వీరభద్ర స్వామి సేవలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణవనం మండల కేంద్రము కోటవీధిలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కొనేటి ఆదిమూలం శనివారం ఉదయం వీరభద్ర స్వామి దర్శించుకున్నారు. టిటిడి అనుబంధ ఆలయమైన వీర భద్ర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ క్రమంలో ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.అనంతరం స్వామి, అమ్మవార్ల అభిషేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని తరించారు. ఈ సందర్భంగా అర్చకులు, ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలుకగా టిటిడి అధికారులు ఆలయ మర్యాదలు చేశారు. ఈ కార్యక్ర మంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎన్ భాస్కరన్ బోస్ మాజీ నెట్‌క్యాప్ చైర్మన్ ఆర్‌డి.ఏకాంబరం మాజీ ఎంపీపీ పి.గోవిందస్వామి సింగిల్ విండో చైర్మన్ ఊరప్ప, కె ఎస్ రవి, అచకట్ల హరి, వేల్‌రెడ్డి, ఏపీ.మోహన్, మొదలియా రామలింగం డిసి శేఖర్, ఎంజీఆర్ కన్నప్ప, మురుగేషన్, సుబ్రహ్మణ్యం, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏయం గిరి ప్రసాద్ రెడ్డి



విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: మండల పరిధిలో ఉన్నత బాలికల పాఠశాలలో పిఆర్టియు అధ్యక్షులుగా శ్రీనివాస్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి.సదాశివన్ మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తుకారాం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అబ్జర్వర్ గా సీనియర్ ప్రధానోపాధ్యాయులు చంగల్రాజు ఎన్నికల అధికారిగా డా. కెఎస్.కణ్ణన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సమస్యలపై చర్చించడం జరిగింది. ఉపాధ్యాయులు తెలియజేసిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి ప్రసాద్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.శ్రీనివాసులు యాదవ్ టి సదాశివన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి ప్రకాష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కెఎస్ కణ్ణన్ మరియు తిరుపతి, చిత్తూరు జిల్లాల రాష్ట్ర, జిల్లా నాయకులు రవి యాదవ్, గురుమూర్తి, సీనియర్ నాయకులు వెంకటరమణ, రమేష్ యాదవ్, నరేంద్రరెడ్డి, శంకర్, సుబ్బరాయలు ఏఎన్ సుబ్రమణ్యం, జీవ, రమేష్, నరేష్, ప్రసాద్, జానకిరామన్, వేణుగోపాల్, నారాయణ రెడ్డి, శ్రీకాంత్, గురు ప్రసాద్ పుత్తూరు, నగిరి, నారాయణవనం, పిచ్చాటూరు, నింద్ర కెవిబి పురం మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహిళా ఉపాధ్యాయినులు, అమ్ములు, పర్వీన్ బేగం, దేవి మీనా తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పిఆర్‌టియూ జిల్లా నూత కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

కార్వేటినగరం సీఐగా హనుమంతప్ప

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.హనుమంతప్ప శుక్రవారం రాత్రి పదవీబాధ్యలను చేపట్టారు. ఈయన గతంలో కర్నూలు ఎస్సీ పీఎస్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై కార్వేటినగరం సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాలను అదుపు చేయడానికి సిబ్బంది కృషి చేయాలన్నారు. అదే విధంగా ట్రాఫిక్ నియంత్రణ, అక్రమ వ్యాపారాలపై ఉక్కుపాదం మోపడానికి సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎర్రచందనం, గుట్కా, గంజాయి రవాణాలపై ప్రత్యేక దృష్టి సారించి నియంత్రణకు కృషి చేస్తానని చెప్పారు. ఈ క్రమంలో భాగంగా సిబ్బందో సీ.ఐ హనుమంతప్పను శాలువలు కప్పి, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి

విశాలాంధ్ర-బాలాయపల్లి: అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని నిండలి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు కథనం మేరకు నిండలి ఎస్సి కాలనీ కి చెందిన వెందోటి చంద్రబాబు (40) తిరుపతి లో వంట మాస్టారు గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.సార్వాత్రిక ఎన్నికలు కు గ్రామానికి వచ్చిన అతను అప్పటినుండి గ్రామంలోనే ఉంటూ సొంత ఇళ్ళు నిర్మించుకుని శుక్రవారం కుటుంబసభ్యులు, బంధుమిత్రులు తో కలిసి ఎంతో ఆనందంగా గృహప్రవేశం చేశారు. నిండలి-కడగుంట రహదారి పక్కన శనివారం ఉదయం చెరువు కల్వర్ట్‌లో మృతదేహం ఉందనే గ్రామస్తులు సమాచారం మేరకు బాలాయపల్లి పోలీసులు ఘటన స్థలికి చేరుకొని మృతదేహన్ని వెలికితేసి అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహనికి పోస్ట్ మార్టం నిమిత్తం వెంకటగిరి ఏరియా ఆసుపత్రి కి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు కి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషదాచాయాలు అలుముకున్నాయి.

ఎస్ఎంసి నూతన విద్యాకమిటి ఛైర్మన్ షేక్ రజియాకు ఘన సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎస్ఎంసి ఎన్నికల్లో నూతనముగా ఎన్నికైన విద్యా కమిటీ ఛైర్మన్ షేక్ రజియాను టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట వెంకట సుధీర్ రెడ్డి సూచన మేరకు బాబు అగ్రహారం హైస్కూల్ విద్య కమిటీ ఛైర్మన్‌గా షేక్ రజియాను ఎన్నుకోవడం జరిగింది. దీనిలో భాగంగా శనివారం ముస్లిం మైనారిటీల తరపున మహిళల తరపున రజియాని శాలువాతో సన్మానించారు. మైనారిటీలకు ఈ అవకాశం కలిగించినందుకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి, సహకరించిన ముస్లింలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముస్లిం మైనారిటీల తరపున రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహోమ్మద్ షఫీ, కోపరేటివ్ బ్యాంక్ మాజీ వైస్ ఛైర్మన్ ఖాదర్ బాషా, మీర్జా, నయీమ్, మీర్జా భాయ్, సయ్యద్, బుజ్జి, జావిద్, జరీనా, తదితర ముస్లిం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు



విశాలాంధ్ర-సోమల: సోమల మండలం సోమల గ్రామంలో రాబోవు వర్షాలు, విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు విద్యుత్ సరఫరాలో అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలలో బాగంగా మండల విద్యుత్ అధికారి మహేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో లైన్ ఇన్స్పెక్టర్ చిన్నప రెడ్డి లైన్ మ్యాన్ జ్యోతీశ్వర్ రెడ్డి సహాయ సహకారాలు తో గ్రామపరిదిలో శనివారం ఉదయం 10.గం.ల నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు సిబ్బంది చే మరమ్మతులు చేపట్టారు. ఈ మధ్య సమయంలో గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. గ్రామంలో సాయంత్రం విద్యుత్ కు సరఫరా ను ప్రారంభించినట్లు తెలిపారు.

శుభ్రమైన తాగునీరు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండల కేంద్రంలో ప్రజానీకానికి పరిశుభ్రమైన తాగునీరు అందించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకునే చర్యలు చేపడుతున్నామని స్థానిక సర్పంచ్ శిల్ప అన్నారు. వెదురుకుప్పం గ్రామం పరిధిలో తాగునీరు సరఫరాలో ఇన్ లైన్ క్లోరినేషన్ సిస్టం పరికరం అమర్చి ఇంటింటికి శుద్ధి చేసిన తాగునీరు అందించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశల వారిగా పంచాయితీ పరిధిలో మరికొన్ని గ్రామాల్లో నీరు శుద్ధి చేసే పరికరాలు అమర్చడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డిఈ శైలజ కుమారి, ఏఈ తిమ్మరాజు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

విశాలాంధ్ర-పలమనేరు: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గిరిధధర్ గుప్తా ఓబుల్ రాజు, భువనేశ్వరిలు పేర్కొన్నారు. శనివారం పలమనేర్ పట్టణంలో సిపిఎం పార్టీ ఆఫీస్ నందు కార్మికులతో కలిసి బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 ఏళ్ల పాటు బెంగాల్ ముఖ్యమంత్రిగా సిపిఎం నుంచి బుద్ధదేవ్ పనిచేశారని, బెంగాల్లో 34 వేలు సిపిఎం పార్టీతో పాటు వామపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని ఎలాయని తెలిపారు. బుద్ధదేవ్ జీవితం ఆదర్శప్రాయమని, పశ్చిమ బెంగాల్ కు నిస్వార్థ సేవలు అందించారని తెలిపారు. ఆయన మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని, ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంల కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, సంజయ్ శర్మ ధనమ్మ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ ఏర్పాటు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలో శనివారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు రాష్ట్రం నుండి మండల స్థాయి వరకు దళిత నాయకులు సంఘం సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు వారు మాట్లాడుతూ దళితులు అనేక రకరకాల సమస్యలు ఉండగా దళిత సంఘం అందరూ కలిసి కట్టుగా మన సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ సమావేశాన్ని ఉద్దేశించి జై భీమ్ సంఘ ఫౌండేషన్ ద్వారా ఏపీ అంబేద్కర్ యువజన సంఘ రాజ్కుమార్ రాజ్ కుమార్ సుధాకర్ రఘుపతి నరేష్ ధన వేణుగోపాల్ గుర్రప్ప గోపి వీరు ఆధ్వర్యంలో అందరూ కలిసికట్టుగా అనేక సమస్యల పైన న్యాయమైన పోరాటం చేసి నాయకులగా నిలవాలని వారు అభిప్రాయాలు తెలియజేశారు

రేపటి నుంచి సర్పంచులు, సెక్రటరీలకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో ఆగస్టు 12 నుంచి మూడు రోజులపాటు గ్రామ సర్పంచులకు, సెక్రటరీలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఉన్నతాధికాల ఆదేశాల మేరకు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వనున్నట్టు ఆయన చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతుందన్నారు. ముఖ్యంగా పంచాయతీ విధులు, బాధ్యతలు, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త సేకరణ, వర్మి కంపోస్టు తయారీ, పంచాయతీ అభివృద్ధికి సంబంధించి ప్రణాళిక, ఆర్థిక వనరులు సమీకరణ తదితర అంశాలపై ఆగస్టు 12, 13, 14వ తేదీలలో శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణా తరగతులకు మండలంలోని 28 గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రగతికి సోపానం జీవన నైపుణ్యాలు

ప్రముఖ సైకాలజిస్ట్ ఎన్.బి.సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యతోపాటు జీవన నైపుణ్యాలు నేర్చుకుంటే ఎంచుకున్న రంగాలలో ప్రగతి సాధించవచ్చునని ప్రముఖ సైకాలజిస్ట్ ఎన్.బి సుధాకర్ రెడ్డి చెప్పారు. శనివారం రేణిగుంట మండలం కరకంబాడి లోని రాస్ బాలాజీ బాల వికాస్ కేంద్రంలో గ్రామీణ విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. తెలివి, జ్ఞానం, సామర్థ్యం, వికాసం పెంచుకుంటే నైపుణ్యాలు అలవాటు అవుతాయన్నారు. చైల్డ్ ఫండ్ ఇండియా సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. వికాస శిక్షకుడు డాక్టర్ వి. శ్రీధర్ మాట్లాడుతూ భావ వ్యక్తీకరణలో జాగ్రత్తలు పాటించాలన్నారు. సృజనాత్మకత చేసే పనికి వన్నె తెస్తుందన్నారు. చదవడంలో నైపుణ్యాలు నేర్పించారు. ప్రాజెక్టు అధికారి ఎస్.రమేష్ రెడ్డి, సమన్వయకర్త ఎన్.భారతి, తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి 14 వరకు సర్పంచులు, సెక్రటరీలకు శిక్షణ

విశాలాంధ్ర -గుడిపాల: గుడిపాల మండల పరిషత్ కార్యాలయంలో ఆగస్టు 12 నుంచి 14 వరకు ఈ మూడు రోజులు పాటు గ్రామ సర్పంచులకు, సెక్రటరీలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు స్థానిక ఎంపీడీవో పేర్కొన్నారు. ఉన్నతాధికాల ఆదేశాల మేరకు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వనున్నట్టు ఆయన చెప్పారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతుందన్నారు. ముఖ్యంగా పంచాయతీ విధులు, బాధ్యతలు, పారిశు ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త సేకరణ, పంచాయతీ అభివృద్ధికి సంబంధించి ప్రణాళిక, ఆర్థిక వనరులు సమీకరణ తదితర అంశాలపై ఆగస్టు 12, 13, 14వ తేదీలలో శిక్షణ ఉంటుందన్నారు. అందువల్ల ఈ శిక్షణా తరగతులకు మండలంలోని 28 గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తప్పక 100 శాతం హాజరు కావాలని ఆయన కోరారు.

నాటు బాంబులు స్వాధీనం వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - గుడిపాల: గుడిపాల మండలఎస్సై కథనం మేరకు చిత్తపారు గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో అడవి పందులను వేటాడుటకు కొంతమంది నాటు బాంబులను వినియోగిస్తున్నారని సమాచారం మేరకు శనివారం జరిగిన మెరుపుదాడిలో చిత్తపార గ్రామం సమీప అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి (భాస్కర్) నుంచి 19 నాటు బాంబులను స్వాధీన పరచుకుని వ్యక్తిని అరెస్టు చేశారు. భాస్కర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా తగు చర్యలు తీసుకొంటామని తెలిపారు.

మండల ఇంచార్జ్ ఎంపీడీవోగా రాఘవేంద్ర రాజు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండల ఇన్చార్జ్ ఎంపీడీవో గా రాఘవేంద్ర రాజు నియమితులయ్యారు. ఆయన ఇప్పటివరకు ఈవోపీఆర్డీగా విధులు నిర్వహించారు ఉన్నతాధికారులు ఉత్తర్వులు మేరకు శనివారం ఇన్చార్జ్ ఎంపీడీవోగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా నుంచి వచ్చి ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో భాస్కర్ తిరిగి నెల్లూరు జిల్లాకు వెళ్లారు.

తిరుపతి జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర -తిరుపతి: ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా ప్లీనరీ సమావేశం లో ఎస్ఎఫ్ఐరాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న నూతన కమిటీ ను ప్రకటించారు.జిల్లా అధ్యక్షుడు గా అక్బర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షులుగా వినోద్(తిరుపతి సిటీ)తేజ (చంద్రగిరి), ఉమేష్ (పుత్తూరు) జిల్లా సహాయ కార్యదర్శిలుగా సుష్మిత (గర్ల్స్ వింగ్) నరేంద్ర (ఎస్వీ యూనివర్సిటీ), బాల (సిటీ), గురువయ్య (శ్రీకాళహస్తి) తొమ్మిది మందితో జిల్లా కార్యవర్గ సభ్యులుగా, 10 మంది జిల్లా కమిటీ సభ్యులు గా మొత్తం 19 మందిని ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి భగత్ రవి మాట్లాడుతూ... తిరుపతి జిల్లా లోని విద్యా రంగం సమస్యలు పై విద్యార్థులను ఐక్యం చేసి పోరాటాలు ద్వారా అన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తాం అని తెలిపారు. ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల కు హాస్టల్ నూతన భవనం ఏర్పాటు చేసి విద్యార్థులు కోర్స్ పూర్తి అయిపోయే వరకు హాస్టల్ లో వసతులు కల్పించాలని, తిరుపతి నగరం లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ, టీటీడీ విద్యా సంస్థల లో నెలకొన్న సమస్యలు పై తీర్మానాలు చేసి వాటి కోసం ఎస్ఎఫ్ఐగా ఉద్యమం చెప్పడుతాం అని తెలిపారు.

రేపే జడ్పీ ఎదుట ఎస్‌టియు మహా ధర్నా

విశాలాంధ్ర-చిత్తూరు: పి.ఎఫ్.ఖాతాల్లో జమకాని కోట్లాది రూపాయల లెక్క తేల్చాలని డిమాండ్ చేస్తూ, సోమవారం ఉదయం చిత్తూరు జడ్పీ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించనున్నట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్.టి.యు) చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి,బోడే మోహన్ యాదవ్ తెలిపారు ఈమేరకు, శనివారం వారొక ప్రకటన విడుదల చేశారు జీతాల నుంచి ప్రతినెల మినహాయిస్తున్న పి.ఎఫ్ చందాలు, ఉద్యోగ ఉపాధ్యాయుల ఖాతాలకు సక్రమంగా జమ కావడం లేదని ఆరోపించారు. ఆన్లైన్లో పి.ఎఫ్ స్లిప్పులు అందుబాటులో లేకపోవడం వల్ల, ఎవరి ఖాతాల్లో ఎంత మొత్తాలు ఉన్నాయో తెలుసుకోలేక ఆందోళన నెలకొందన్నారు. రుణాలు పొందాలన్నా, పదవీ విరమణ పొందేవారు తుది మొత్తాలు పొందాలన్నా తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతున్నాయని తెలిపారు. సోమవారం జరిగే ధర్నాకు, ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని టీచర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికిన సినీ హీరో మోహన్ బాబు

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి హైదరాబాదు నుండి ఎయిర్ ఇండియా విమానంలో తిరుపతి విమానాశ్రయానికి తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శనివారం చేరుకున్నారు. ఈయనకు సినీ హీరో మోహన్ బాబు స్వాగతం పలికారు. అనంతరం తిరుమలకు రోడ్డు మార్గం గుండా వెళ్లారు.

శిక్షణ కార్యక్రమానికి హాజరుకండి

విశాలాంధ్ర-చంద్రగిరి: ప్రిన్సిపల్ ముఖ్య కార్యనిర్వహణా ధికారి/ జిల్లా పంచాయితీ వనరుల కేంద్రం చిత్తూరు వారి ఆదేశముల మేరకు గ్రామ పంచాయితీ సర్పంచులకు, పంచాయితీ కార్యదర్శులకు 12 నుండి 14వ తేదీ వరకు మూడు రోజులు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు పారిశుద్ధ్యము మరియు ఘున వ్యర్థాల నిర్వహణ, గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక పరిశీలన కార్యక్రమము పై రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమము శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ ద్వారా నిర్వహించబడుతుందని ఎండిఓ వివి సూర్య సాయి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధిత సిబ్బంది ప్రతి ఒక్కరు ఈ శిక్షణ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా ఆయన కోరారు.

స్వాస్థ్య ఆసుపత్రి ఉచిత సేవలను ఉపయోగించుకోండి

విశాలాంధ్ర-మదనపల్లె: సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నడపబడుతున్న స్వాస్థ్య ఆసుపత్రి ఉచిత సేవలను అవసరమైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకో వాలని స్వాస్థ్య హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వెంకటరమణ అన్నారు. శనివారం బెంగళూరు వైదేహి హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ దుర్గాప్రసాద్ ఆయన బృందంతో స్వాస్థ్య హాస్పిటల్ నందు ఉచిత గుండె పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాస్థ్య ఆసుపత్రిలో ఉచిత సేవలను అవసరమైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ గుండె పరీక్షా శిబిరాన్ని స్థానికులే కాకుండా చుట్టుపక్కల ప్రజలు సైతం సద్వినియోగ పరచుకున్నారన్నారు. ఈ స్వాస్థ్య ఆస్పత్రిలో ప్రతిరోజు జనరల్ మెడిసిన్, ఎముకలు, గర్భిణీ స్త్రీలు, దంత, ఫిజియోథెరపీ విభాగాలు 24 గంటలు పనిచేస్తున్నాయన్నారు. ఇక్కడ ఓపికార్డుకు సైతం డబ్బు చెల్లించినవసరం లేదని, హాస్పిటల్లో బెడ్ చార్జీలు పూర్తిగా ఉచితమని, ఫిజియోథెరపీ సేవలు కూడా ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు వైదేహి హాస్పిటల్ డాక్టర్ల బృందం మరియు స్వాస్థ్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపకుంటే పోరాటం ఉధృతం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని, అక్రమంగా తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. శనివారం మదనపల్లి స్థానిక సంతగేటు లోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన వంట కార్మికులు, స్కూల్ స్వీపర్లు తదితర కార్మికులపై గ్రామాలలో రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని, రాజకీయ కక్షలతో అక్రమంగా తొలగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కక్ష సాధింపు చర్యలు వుండవని, దౌర్జన్యాలు ఉండవని అసెంబ్లీ సాక్షిగా కూడా తెలిపారని, కార్మికులను తొలగించవద్దని అధికారులకు ఆదేశాలు పంపాలని డిమాండ్ చేశారు. మా పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పటిదాక మీరు ఉద్యోగాలు చేశారు. ఇప్పుడు మా వాళ్ళు ఉద్యోగాలు చేస్తారని కొన్ని చోట్ల నాయకులు వాదనలు చేస్తున్నారని వీరికి సర్వీసు కండిషన్లు, పని గంటలు, పని విధి విధానాలున్నాయని తెలిపారు. ప్రజలకు వివిధ సేవలు అందించాల్సినది ప్రభుత్వ యంత్రాంగం. ఏ పార్టీ అధికారంలో వున్నా ఈ యంత్రాంగం ద్వారానే ప్రజాపాలన అందుతుందని, చిరుద్యోగులను బెదిరించడం, బలవంతాన రాజీనామా లు చేయించడం లాంటి సంఘటనలతో కొందరు ఆత్మహత్యే దిక్కంటూ బోరున విలపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అరకొర వేతనాలతో బతుకీడుస్తున్న చిరుద్యోగులకు ఈ మాత్రం ఉపాధి కూడా పోతే జీవించడమే కష్టమవుతుందని అన్నారు. చిరుద్యోగులైన స్కీమ్ వర్కర్స్ పై రాజకీయ వేధింపులు అరికట్టాలని, అక్రమంగా తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, రెడ్డప్ప, మురళి చలపతి, కదిరెప్ప, రామచంద్ర, మల్లీ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి నియోజకవర్గ పరిధి లోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు మరియు ఏయన్‌యంలు రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో అన్నారు. మూడు రోజుల పంచాయతీ కార్యాదర్శులు, సర్పంచులు మరియు ఏ యన్ యం ల శిక్షణా, అవగాహనా ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు చిత్తూరు, కడపజిల్లాలలో ఇప్పటికే ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నట్లు తెలిపా రు. ఐతే అన్నమయ్య జిల్లాలో ఈ పరిస్థితి లేదని ఇది మదనపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు తప్పిందని దీన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఇందుకు ఆశా కార్యకర్తలు,ఏ యన్ యం లతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు తమ తమ గ్రామపంచాయతీ లనందు పర్యటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోమవారం జరిగే ప్రజా పిర్యాదుల కార్యక్రమం లో అందరూ పాల్గొని వచ్చే పిర్యాదు లపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ భానుప్రసాద్, ఎంపిపి రెడ్డెమ్మ, వైస్ ఎంపిపి రమణ, సర్పంచ్ లు ప్రభాకర్, ఆనంద పార్థసారథి, శరత్ రెడ్డి, మరియు ఆరోగ్య కార్యకర్తలు, టీడీపీ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, పణికర్ రెడ్డి, జె ఎల్ రమణ, శశి తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటులో...

రిటైర్డ్ ఉద్యోగుల పాత్ర కీలకం

- వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులను అష్ట కష్టాలు పెట్టింది
- విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నెలవారీ సమావేశం శనివారం ఉదయం జరిగింది. సమావేశం అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును సన్మానించారు. అయితే తనకన్నా పెద్దలైన రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించడం సముచితమని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ శంకర్ ని ఎమ్మెల్యే శాలువ కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే చర్యను హర్షిస్తూ రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున కరతాళధ్వనులతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శేషజీవితాన్ని రిటైర్డ్ ఉద్యోగులు ప్రశాంతంగా గడపాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆకాంక్షించారు. ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటులో రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకంగా నిలిచిందని ఆయన అన్నారు. ప్రస్తుత ఉద్యోగులకు రిటైర్డ్ ఉద్యోగులకు మధ్య పూర్తి వ్యత్యాశం ఉందని ఆయన చెప్పారు. మీరంతా ఉద్యగాన్ని బాధ్యతతో ఎటువంటి ఒత్తుడులు లేకుండా చేస్తే ప్రస్తుత ఉద్యగోల్లో రాజకీయాలు ఉన్నాయని నేతల ఒత్తిడి ఎక్కువుగా ఉందని ఎమ్మెల్యే చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారశైలితో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగలు ఎన్నో అవస్థలు పడ్డారని ఆయన తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జీతాలను ఒకటవ తేదీకే ఇస్తోందని ఆయన చెప్పారు. రిటైర్డ్ ఉద్యగులకు మూడు నెలలకు ఒకసారి అన్ని వైద్యపరీక్షలు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. తమకు కేటాయించిన స్థలంలో అక్రమంగా పెన్షర్ల సంఘం పేరిట దౌర్జన్యంగా భవనాన్ని నిర్మించారని ఎమ్మెల్యే దృష్టికి రిటైర్డ్ ఉద్యోగులు తీసుకొచ్చారు. దీనిపై అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బుల్లెట్ రమణ, మునిశేఖర్ రాయల్,రమణరాజు, జనసేన నాయకులు రాజా రెడ్డి, లోకేష్, బాబ్జి, రాజేష్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు వెంకటేశం శెట్టి, ఎస్ జీ మునికృష్ణయ్య, సిద్ధయ్య, గోపాల్, బి వెంకటరమణ, చింతకాయల కృష్ణయ్య, వెంకటరమణ తదితరలు పాల్గొన్నారు.

పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయింపు

విశాలాంధ్ర -చిత్తూరు : గ్రామీణ ప్రాంతాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పంచాయతీలు సంబంధించి జనరల్ ఫండ్స్ నుంచి నిధులను వ్యయం చేసుకోవచ్చని ఆదేశాలు జారీ చేసింది. గతంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మైనర్ పంచాయతీలకు కేవలం 100 రూపాయలు మాత్రమే ఈ జనరల్ ఫండ్స్ నుంచి ఖర్చు చేయాలని నిబంధన ఉండగా, దీన్ని ప్రస్తుతం 10,000 కు పెంచారు, గతంలో మేజర్ పంచాయతీలకు రెండు వందల రూపాయలు ఉండగా దాన్ని 25 వేల రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా వ్యాప్తంగా 696 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో మైనర్ గ్రామపంచాయతీలు 670, మేజర్ పంచాయతీలు 26 ఉన్నాయి. ఈ నిధులతో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామాల్లోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడంతో పాటు , పంచాయతీ కార్యాలయాల వద్ద ఆగస్టు 15న జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది.

వేడుకగా ద్రౌపది అమ్మవారి ఊరేగింపు

విశాలాంధ్ర -పిచ్చాటూరు : పిచ్చాటూరులో జరుగుతున్న ధర్మరాజు తిరునాళ్లలో రెండవ రోజైన శనివారం ద్రౌపతి అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. సాయంత్రం అమ్మవారిని ట్రాక్టర్ పై అధిష్టించి వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో అందంగా అలంకరించి ముస్తాబు చేశారు. అనంతరం పిచ్చాటూరు పురవీధుల్లో మంగళ వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ళ నడుమ అమ్మవారి ఊరేగింపు వైభవంగా సాగింది. ఊరేగింపుగా వచ్చిన అమ్మవారికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు. కంకణం ధరించిన దీక్షపరులు ఊరేగింపు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అమ్మవారి సేవలో తరించారు. రేపు భకాశుర వధ పిచ్చాటూరులో జరుగుతున్న ధర్మరాజు తిరునాళ్లలో భాగంగా మూడవరోజు అయిన మంగళవారం భకాశుర వధ ఘట్టం నిర్వహించనున్నారు. సాయంత్రం మూడు గంటలకు భీమ, భకాశురులు ఊరేగింపు, అనంతరం స్థానిక క్యాంప్ గ్రౌండ్ లో భకాశుర వధ, రాత్రి భీమ సేనుని ఉత్సవమూర్తి ఊరేగింపు జరగనుంది.

క్రీడారంగంలో రాణిస్తున్న

యువకులకు ప్రోత్సాహ బహుమతులు ఇవ్వాలి

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణంలోని టీకేసి జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ కి పెద్ద ఎత్తున విద్యార్థులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా సాంస్కృతిక కళా క్రీడా ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఆ సందర్భంగా పలమనేరు నియోజక వర్గంలోని విద్యార్థులను యువకులను ఉత్సాహపరచడానికి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నా మన్నారు. రాష్ట్ర దేశంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వాలు క్రీడా స్ఫూర్తితో క్రీడారంగంలో రాణిస్తున్న యువకులకు ప్రోత్సాహ బహుమతులు ఇవ్వాలని అలాగే ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులు ఆడుకోవడానికి నాణ్యమైన ఆట పరికరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభు త్వం రాష్ట్రంలోని క్రీడాకా రులకు ప్రతి సంవత్సరం క్రీడా వార్షికో త్సవాలు నిర్వహిం చాలని తద్వారా నైపుణ్యం కలిగిన క్రీడాకారులకి తగు గుర్తింపు అందించి వారు దేశ స్థాయిలో కూడా పోటీ పడటానికి ప్రభుత్వ సహకారం అందించాల న్నారు. ఏఐఎస్ఎఫ్ నిర్వహిస్తున్న ఈ వాలీ బాల్ టోర్నమెంట్ కి మద్దతుగా నిలుస్తూ తమ వంతు సహాయం కోసం ఏ సమయంలో ఏమి కావాలన్నా సహాయం చేస్తానని మద్దతు ఇచ్చి విద్యార్థులకి సందేశం ఇచ్చినటువంటి డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ (అన్నదాన కర్త) ఏఐఎస్ఎఫ్ నాయకత్వంకు ధన్యవాదాలు తెలిపారు .ఆగస్టు 12వ తారీఖున ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో నిర్వహించే విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆకుల గజేంద్ర ప్రసాద్ని ఆహ్వాని స్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పలమనేరు నాయకులు షేక్ బాబు బాలాజీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పట్టణ కార్యదర్శి మంజునాథ్ గంగవరం మండల కార్యదర్శి గుర్రప్ప తోపాటు 20 వాలీబాల్ టీంలు విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరంబాడి సుందరాచారికి పుష్పాంజలి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతం మా తెలుగు తల్లికి మల్లెపూదండ,మా కన్న తల్లికి మంగళారతులు... గీత రచయిత ప్రసన్నకవి శంకరంబాడి సుందరాచారి 111 వ జయంతిని పురస్కరించుకుని తిరుపతి నగరంలోని లక్ష్మీపురం కూడలి వద్ద వారి విగ్రహానికి జిల్లాలోని సాహితీ సంస్థలు ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా శంకరంబాడి సాహితీ పీఠం అధ్యక్షురాలు డాక్టర్ డి.మస్తానమ్మ మాట్లాడుతూ తెలుగు జాతికి స్ఫూర్తివంతమైన చారిత్రక సాంస్కృతిక వారసత్వ గీతాన్ని అందించిన సుందరాచారి చిరస్మరణీయుడని, ఈ గీతాన్ని బడిపిల్లలు నిత్యం ప్రార్ధన గీతంగా ఆలపించటం తెలుగు జాతి కవికి ఇచ్చే గౌరవమని పేర్కొన్నారు.సుందరాచారి జయంతిని రాష్ట్రప్రభుత్వం ప్రతి ఏటా అధికారిక కార్యక్రమంగా జరపాలని రచయితల సంఘాలు కోరాయి . ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాకం నాగరాజ, మన్నవ గంగాధర ప్రసాద్, ఏనుగు అంకమనాయుడు ,తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షులు తమటం రామచంద్రా రెడ్డి, పేరూరు బాలసుబ్రమణ్యం, అభ్యుదయ రచయితల సంఘం అధ్య క్షులు యువశ్రీమురళి, వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, నిర్మల, నాగయ్య , షరీఫ్ పాల్గొని శంకరంబాడికి ఘనంగా నివాళులు అర్పించారు.

సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో ప్రతి రెండవ శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ ప్రజా సమస్యలకు పరిష్కార కార్యక్రమాన్ని తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ శనివారం పార్టీ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శెట్టిపల్లి భూ సమస్యల పరిష్కారం కోసం 3,000 మంది తమ గోడును విన్నవించడం జరిగిందని వివరించారు. అలాగే తిరుమలలోని ఆర్బి సెంటర్లోని సుమారు 50 సంవత్సరాలు నుండి నివాసం ఉంటున్న 84 కుటుంబాలను డిస్టర్బ్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని విన్నవించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా తిరుపతి మున్సిపాలిటీ డివిజన్లో అభివృద్ధి చేయాల్సిన తాగునీటి ఏర్పాటుతోపాటు వాటర్ ట్యాంక్ ను నిర్మించాలని కోరారు. సిసి రోడ్లు కాలువలు కట్టించాలని సంబంధిత అధికారు లకు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇల్లుకు సంబం ధించి వెంటనే కేటాయించాలని అర్జీదారులు మొరపెట్టుకున్నారని పేర్కొన్నారు. గత వైసిపియాయంలో అక్రమాలకు గురైన చెరువులను సర్వే చేసి వెంటనే చెరువు అభివృద్ధికి రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి 20 సమస్యలపై వినతులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యదర్శి మనోహర్ ఆచారి. పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఉ ట్లసురేందర్ నాయుడు, యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు